ప్రజాశక్తి
శుక్రవారం 25 ఆగస్టు 2023 5 విజయనగరం



ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-విజయనగరం

జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కోసం ఉపాధ్యాయులు ఈనెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని డిఇఒ బి.లింగేశ్వరరెడ్డి ఒక ప్రకటనలో కోరారు. అన్ని ప్రభుత్వ యాజమాన్యాల (ప్రైవేటు యాజమాన్యం మినహా) పాఠశాలలో పనిచేస్తున్న 10 సంవత్సరాల కనీస సేవ పూర్తి చేసిన వారి అర్హతలను అనుసరించి దరఖాస్తులను కోరుతున్నట్లు తెలిపారు. సంబంధిత హెచ్‌ఎం, ఎంఇఒ, డిప్యూటీ డిఇఒ నుంచి డిఇఒ కార్యాలయానికి అందజేయాలని పేర్కొన్నారు.

గిరిజన విశ్వవిద్యాలయం... ఈ పేరు మన రాష్ట్రంలో తొమ్మిదేళ్లుగా వినిపిస్తున్నమాట. ఆ మాటలు కోటలు దాటినా ఆచరణ గడప దాటలేదు. కేంద్ర ప్రభుత్వ కొర్రీలు, రాష్ట్ర ప్రభుత్వాల చిత్తశుద్ధి లోపంతో తొమ్మిదేళ్ల తరువాత నేడు రెండోసారి శంకుస్థాపన కార్యక్రమం జరుగుతోంది. ఇప్పటికైనా ఆచరణలో ముందుకు సాగుతుందా? లేక ఇదంతా ఎన్నికల ఎత్తుగడల్లో భాగమేనా? అన్న సందేహాలు వ్యక్తమౌతున్నాయి. గత అనుభవాలు, ప్రస్తుత ప్రకటనలు ఇందుకు ఉదాహరణగా చాలా మంది చెప్తున్నారు. దీనికితోడు నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించకుండా శంకుస్థాపనకు సిద్ధపడడంపైనా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

చినమేడపల్లి వద్ద సిఎం శంకుస్థాపన చేయనున్న స్థలం

తొమ్మిదేళ్ల తరువాత తొలి అంకం

- రెండోసారి శంకుస్థాపన
- నిర్వాసితులకు అందని పరిహారం
- గిరిజన వర్సిటీకి నేడు సిఎం శంకుస్థాపన
- ఇప్పటికైనా పాలకులకు స్థిరత్వం సిద్ధించేనా?

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

రాష్ట్ర విభజన సందర్భంగా ఉమ్మడి విజయనగరం జిల్లాలో గిరిజన వర్సిటీ ఏర్పాటుకు అప్పట్లో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం విదితమే. దీని ఏర్పాటుకు తొలుత 'అదుగో ఇదిగో..' అంటూ నెట్టుకొచ్చింది. గతంలో టిడిపి, నేటి వైసిపి ప్రభుత్వాలు కూడా భూసేకరణ పేరుతో కాలం గడిపాయి. టిడిపి ప్రభుత్వంలోనే కొత్తవలస మండలం రెల్లి రెవెన్యూ పరిధిలో 526 ఎకరాల భూమి సేకరించి, నష్టపరిహారం కూడా చెల్లించినప్పటికీ వైసిపి వచ్చాక రద్దు చేసింది. నాలుగైదు చోట్ల భూమి పరిశీలించి చివరికి మెంటాడ మండలం కుంటినవలస మధుర గ్రామం చినమేడపల్లి, దత్తిరాజేరు మండలం మర్రివలసలో భూమిని గుర్తించారు. అనేక ఊగిసలాటల తరువాత కేంద్ర ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటు చేసేందుకు అంగీకరించింది. ఈ నేపథ్యంలో విశ్వవిద్యాలయం నిర్మాణానికి 561.91 ఎకరాల భూసేకరణ ప్రక్రియ పూర్తయింది. ఈ ప్రక్రియను సకాలంలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.37.45 కోట్లు కేటాయించింది. నేడు (ఈనెల 25న) సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ కూడా హాజరు కానున్నారు.

కానీ, నిర్మాణ పనులపైనే అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. భూమి గుర్తింపు, దాని ఖరారు చేయడం, అప్పగింతలకే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తొమ్మిదేళ్ల తాత్సారం చేశాయంటే నిర్మాణానికి ఇంకెన్నాళ్లో అంటూ అనుమానాలు రావడం సహజమే. ఇందుకు కారణం కూడా లేకపోలేదు. 2013లో రాష్ట్ర విభజన జరిగినప్పటికీ 2019-20లో వరకు గిరిజన వర్శిటీ ఏర్పాటుకు కేంద్రం అనుమతులు ఇవ్వలేదు. ఎట్టకేలకు 2019లో ఏర్పాటు చేసినప్పటికీ తొలి నాలుగేళ్లు నిధులు కేటాయించలేదు. ఆ తరువాత తరగతుల నిర్వహణకు తగ్గట్టు లేదా అంతకన్నా తక్కువ రూ.18కోట్ల చొప్పున కేటాయిస్తూ వచ్చింది. మౌలిక సదుపాయాల పేరిట రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.50కోట్లు ఏమూలకూ సరిపోని పరిస్థితి ఉందని విద్యావేత్తలు చెబుతున్నారు. మరోవైపు స్థల గుర్తింపు, సేకరణ పేరుతో నాటి టిడిపి ప్రభుత్వం కూడా తీవ్ర జాప్యం చేసింది. తొలుత పాచిపెంట మండలంలోనూ, ఆ తరువాత సాలూరు మండలం కొట్టక్కి, అనంతరం విజయనగరం మండలం గుంకలాం వద్ద భూములను పరిశీలన చేశారు. ఇలా సుమారు మూడేళ్లు కాలం గడిపిన తరువాత నాలుగో ఏట ఎట్టకేలకు 2019 ఎన్నికలకు ముందు అప్పటి టిడిపి ప్రభుత్వం కొత్తవలస మండలం రెల్లి రెవెన్యూ పరిధిలో 526 ఎకరాల భూమిని సేకరించింది. అక్కడి గిరిజనులకు రూ.కోట్ల పరిహారం కూడా చెల్లించింది. రూ.5కోట్ల వ్యయంతో రక్షణ గోడ నిర్మాణం కూడా చేపట్టారు. అనంతరం వైసిపి అధికారంలోకి రావడంతో కథ మొదటికి వచ్చింది. మళ్లీ స్థల సేకరణ కోసం వేట ప్రారంభించి ఎట్టకేలకు గతేడాది దత్తిరాజేరు - మెంటాడ మండలాల సరిహద్దు గ్రామాల్లో భూసేకరణ చేపట్టి నేడు శంకుస్థాపనకు సిద్ధమౌతున్నారు. తాము అధికారంలోకి వస్తే వర్శిటీని మార్చుచేస్తామంటూ టిడిపికి చెందిన పార్వతీపురం నియోజకవర్గ నాయకులు ప్రకటన చేయడంతో పూటకో ఊరు... రోజుకో ప్రాంతం అంటూ అన్నట్టుగా ఉందని చాలా మంది వ్యాఖ్యానిస్తున్నారు. మరోవైపు తమకు పూర్తిస్థాయిలోను, ముందుగా చెప్పిన ప్రకారం పరిహారం ఇవ్వడం లేదంటూ మర్రివలస, కుంటినవలస గ్రామాలకు చెందిన నిర్వాసితులు డి-పట్టాదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అనధికారికంగా సాగులోవున్న చిన్నసన్నకారు రైతులకు కనీసం పరిహారం ఇవ్వలేదు. ఇంకా రూ.1.37కోట్ల మేర చెల్లించాల్సివుందని సాక్షాత్తు అధికారులే చెబుతున్నారు.

ఎయు క్యాంపస్‌లో తరగతులు

ప్రస్తుతం గాజులరేగ సమీపంలో పాత ఎయు క్యాంపస్‌లో గిరిజనవర్శిటీ తరగతులు నిర్వహిస్తున్నారు. వర్శిటీలో 200మంది విద్యార్థులు ఉన్నారు. కేవలం 13డిపార్ట్‌మెంట్లలో 14 రకాల కోర్సులు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మరికొన్ని కోర్సుల ఏర్పాటుకు అనుమతులు లభించినప్పటికీ వసతి సమస్య వల్ల ముందుకు సాగలేని పరిస్థితి. ఉన్న డిపార్ట్‌మెంట్లకే భవనాలు, గదులు సరిపోవడం లేదు. ఇక విద్యార్థుల సమస్యల గురించి వేరేగా చెప్పనక్కర్లేదు. లేబొరేటరీ, లైబ్రరీ, ఆటస్థలాలు, జిమ్, పరిశోధనకు అవసరమైన ఇతర సదుపాయాలు లేకపోవడం వల్ల సీతం, ఎంవిజిఆర్ ఇంజినీరింగ్ కాలేజీలు, మాన్సాస్ పరిధిలోని ఎంఆర్ అటానమస్, ఎంఆర్ డిగ్రీ కాలేజీలపై ఆధార పడుతున్నారు.

తరగతులొక చోట, ప్రయోగాలు మరోచోట, పరిశోధనలు ఇంకోచోట జరుగుతుండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్శిటీకి హాస్టల్ నిర్వహణకు నిధులు ఉన్నప్పటికీ అందుకు తగ్గ భవనం లేదు. దీంతో, సమీపంలోని సీతం కాలేజీ యాజమాన్యంతో ఒప్పందం కుదుర్చుకుని అక్కడ 100మంది విద్యార్థులకు హాస్టల్ సదుపాయం కల్పించారు. మిగిలిన విద్యార్థులు అక్కడ కూడా ఉండేందుకు అవకాశం లేకపోవడంతో ముఖ్యంగా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన విద్యార్థులు వెనుదిరుగుతున్నారు. ఇక సెమినార్ హాళ్లు, ఆట స్థలాలు, సెంట్రల్ లైబ్రరీ వంటి సదుపాయాల గురించి వేరేగా చెప్పనక్కర్లేదు. గిరిజన ప్రాంతాలపై పరిశోధనలు అనే మాటే లేదు. దీంతో, గిరిజన వర్శిటీ లక్ష్యం నీరుగారుతోంది. ఈ నేపథ్యంలో స్థలాల గుర్తింపు, సేకరణకే తొమ్మిదేళ్లు పడితే నిర్మాణానికి, అందుకు తగ్గ నిధులు కేటాయించడానికి ఇంకెన్ని దశాబ్దాలు పడుతుందో అంటూ పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

అధికారులతో చర్చిస్తున్న మంత్రులు బొత్స సత్యనారాయణ, రాజన్నదొర

సిఎం పర్యటనకు సర్వం సిద్ధం

ఏర్పాట్లను పరిశీలించిన మంత్రులు బొత్స, రాజన్నదొర

ప్రజాశక్తి-దత్తిరాజేరు

జిల్లాలోని దత్తిరాజేరు, మెంటాడ మండలాల పరిధిలో గిరిజన యూనివర్సిటీ నిర్మాణానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారు. ముఖ్య అతిథిగా కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హాజరుకానున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం రాష్ట్ర మంత్రులు బొత్స సత్యనారాయణ, పి.రాజన్నదొర, వైసిపి ఉత్తరాంధ్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి వైవి సుబ్బారెడ్డి, జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, కలెక్టర్ నాగలక్ష్మి, జెసి అశోక్ పరిశీలించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు గత నాలుగు రోజులుగా తీవ్ర కృషి చేస్తున్నారు. మెంటాడ మండలం చిన మేడపల్లి రెవెన్యూ పరిధిలో శంకుస్థాపన కోసం శిలాఫలకాన్ని ఏర్పాటు చేశారు. శంకుస్థాపన అనంతరం దత్తిరాజేరు మండలం మరడాం గ్రామం జాతీయ రహదారి ప్రక్కన సభా ప్రాంగణం ఏర్పాటు చేశారు. సిఎం సభను జయప్రదం చేసేందుకు అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని వైవి సుబ్బారెడ్డి అన్నారు. వారి వెంట గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య ఉన్నారు.

నాలుగు కిలోమీటర్ల కే రెండు హెలీప్యాడ్లు

ముఖ్యమంత్రి సభా ప్రాంగణం వద్ద హెలీప్యాడ్ ఏర్పాటు చేసి అక్కడి నుంచి నాలుగు కిలోమీటర్లు రోడ్డు మార్గంలో వెళ్లి చినమేడపల్లి వద్ద శంకుస్థాపన చేసేందుకు వీలుగా తొలుత అధికారులు చర్యలు చేపట్టారు. సభా స్థలం మరడాం నుండి నాలుగు కిలోమీటర్లు చకచకా తారు రోడ్డు కూడా వేశారు. బుధవారం రాత్రి ముఖ్యమంత్రి సెక్యూరిటీ నిఘా వర్గం ఆదేశాల మేరకు రోడ్డు మార్గం బాగోలేదని ఆదేశించడంతో గురువారం శంకుస్థాపన స్థలం వద్ద అప్పటికప్పుడు 10 ఎకరాల స్థలంలో చెట్లను తొలగించి చదును చేసి మరో హెలిప్యాడ్ తయారు చేశారు. విశాఖపట్నం నుండి నేరుగా శంకుస్థాపన స్థలం వద్దకు హెలికాప్టర్లో చేరుకొని శంకుస్థాపన అనంతరం తిరిగి హెలికాప్టర్లో మరడాం వద్ద హెలిప్యాడ్ వద్ద కు చేరుకుంటారు.

సభా ప్రాంగణం అంతా పోలీసులే

ముఖ్యమంత్రి సభా ప్రాంగణం వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణం వద్ద ఎటు చూసినా పోలీసులు మోహరించారు.

ఆరోగ్య సేవలను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలోని విటి అగ్రహారంలో నూతనంగా నిర్మించిన వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి, మేయర్ విజయలక్ష్మి గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సుమారు 25 వేల మంది జనాభా కలిగిన ఈ ప్రాంతానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ప్రాంతంతో పాటు, చుట్టు పక్కల గ్రామాల ప్రజలకు ఈ ఆరోగ్య కేంద్రం ఉపయోగకరమన్నారు. ఇక్కడ పూర్తిస్థాయిలో వైద్యులు, వైద్య సిబ్బంది నియామకాలు జరిపామన్నారు. పేదలు వైద్యం కోసం ఇబ్బందులు పడకూడదని.. వారి చెంతకే వైద్య సేవలు తీసుకు వెళ్లాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమన్నారు. ఆసుపత్రి సేవలను ప్రజలంతా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయా యాదవ్, కమిషనర్ శ్రీరాములు నాయుడు, కార్పొరేటర్ చందు పార్టీ నాయకులు, నగర పాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

నీటితో కళకళలాడుతున్న మడ్డువలస రిజర్వాయరు

మడ్డువలస ప్రాజెక్టుకు జలకళ

ప్రజాశక్తి - వంగర

మండలంలోని గొర్లె శ్రీరాములనాయుడు మడ్డువలస ప్రాజెక్టు జలకలను సంతరించుకుంది. ప్రాజెక్టు ప్రధాన గేట్లు మరమ్మతులకు గురికావడంతో వాటిని బాగు చేసేందుకు ప్రాజెక్ట్ అధికారులు ప్రాజెక్టులో ఉన్న నీటినంతటిని ఇటీవల దిగువకు విడిచి పెట్టడంతో ప్రాజెక్టులో నీరు లేక బోసిపోయిన విషయం తెలిసిందే. దీంతో మడ్డువలస ప్రాజెక్టు దిగువ ఆయకట్టు రైతులు కూడా ఈ ఏడాది పూర్తిస్థాయిలో సాగునీరు అందుతుందో లేదో అని ఇంతవరకు అనుమానం వ్యక్తం చేశారు. ప్రాజెక్టు అధికారులు కూడా ఆయకట్టుకు సాగునీరు అందించగలమా లేదా అని తలల పట్టుకున్న పరిస్థితి ఉండేది. ప్రస్తుతం మండలంలో పెద్దగా వర్షాలు కురవకపోయినప్పటికీ ఎగువున కురుస్తున్న వర్షాలు కారణంగా సువర్ణముకి, వేగావతి నదుల నుంచి నీరు వచ్చి చేరడంతో మడ్డువలస ప్రాజెక్టు జలకలతో నీరు పుష్కలంగా నిండిపోవడంతో మడ్డవలస ప్రాజెక్ట్ దిగువ ఆయకట్టుకు సాగునీటికి ఇబ్బంది ఉండదని తెలుసుకున్న రైతులు, అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాజెక్టులో ప్రస్తుత నీటి పరిస్థితి..?

మండలంలోని గొర్లె శ్రీరాములు నాయుడు మడ్డువలస ప్రాజెక్టు 65 మీటర్లు లెవెల్ నీటిమట్టానికి గాను, ప్రాజెక్టులో ప్రస్తుతం 63.01 లెవెల్ నీటిమట్టం ఉందని ప్రాజెక్టు ఎఇలు నితిన్, అన్వేష్‌లు గురువారం తెలిపారు. సువర్ణముకి, వేగావతి నదుల నుంచి 1743 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుందన్నారు. కుడి ఎడమ కాలువల ద్వారా 710 విడిచి పెడుతున్నట్లు తెలిపారు. పై అధికారి సూచన మేరకు ఒక ప్రధాన గేటు ద్వారా దిగివను ఉన్న నారాయణపురం ఆనకట్టుకు 200 క్యూ సెక్కుల నీటిని విడిచి పెడుతున్నామన్నారు.

వైసిపిలో అసమ్మతి రాగం

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని ఆరోపణలు • టిడిపి వైపు చూస్తున్న అసమ్మతివాదులు

ప్రజాశక్తి-బొబ్బిలి



బొబ్బిలి నియోజకవర్గంలో వైసిపిలో అసమ్మతి రాగం రోజురోజుకు పెరుగుతోంది. బొబ్బిలి నియోజకవర్గ పరిధిలో మున్సిపాలిటీతోపాటు గ్రామాల్లో వైసిపిపై అసమ్మతి పెరగడంతో రానున్న ఎన్నికల్లో టిడిపికి అనుకూలంగా ఉంటుందని అధికార పార్టీ నేతలే చర్చించుకుంటున్నారు. ఇప్పటికే కొంతమంది వైసిపి కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బేబినాయనతో టచ్‌లో ఉన్నట్లు చర్చ సాగుతోంది. ఆవిర్భావం నుంచి వైసిపిలో ఉంటున్న వారికి ప్రాధాన్యత ఇవ్వడం లేదని పలువురు సీనియర్ నాయకులు బహిరంగంగానే వాపోతున్నారు.

స్వపక్షంలో విపక్షం

బొబ్బిలి మున్సిపాలిటీలో కొంతమంది వైసిపి కౌన్సిలర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. వీరంతా వైసిపిలో ఉంటూ తమ అసమ్మతి రాగాన్ని వినిపిస్తున్నారు. కౌన్సిల్ సమావేశంలో వైసిపి కౌన్సిలర్లు ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నారంటే వారిలో ఎంత అసంతృప్తి ఉందో అర్థం చేసుకోవచ్చు. కౌన్సిల్ సమావేశంలో ప్రతిపక్ష, స్వపక్ష కౌన్సిలర్లు ప్రజా సమస్యలపై నిలదీస్తే చైర్మన్ సావు వెంకట మురళీకృష్ణకు అండగా వైస్ చైర్మన్ చెలికాని మురళి ఉండేవారు. వారందరికీ సమాధానం చెపుతూ శాంతింపజేసేవారు. ఇప్పుడు ఆయన కూడా అసమ్మతితో ఉన్నట్లు తెలిసింది. బొబ్బిలి రాజులు వైసిపిలో ఉన్నప్పుడు ప్రస్తుత అసమ్మతివాదుల్లో కొంతమంది ఇందులో, బొత్స సత్యనారాయణతోపాటు కలిసి కాంగ్రెస్‌లో మరికొంతమంది ఉండేవారు. మంత్రి బొత్స సత్యనారాయణ కాంగ్రెస్‌ను వీడి వైసిపిలో చేరడంతో ఆయన కేడరంతా అందులో చేరింది. బొత్స వైసిపిలో చేరడంతో రాజులు వైసిపిని వీడి టిడిపిలో చేరారు. రాజులు టిడిపిలో చేరినా, వైసిపిలో వారి వెంట ఉన్న కొంతమంది అధికార పార్టీలో కొనసాగుతున్నారు. బొత్సతో వైసిపిలో చేరిన వారికి, రాజులతో టిడిపిలోకి వెళ్లకుండా అధికార పార్టీలో కొనసాగుతున్న వారికి బొబ్బిలి నియోజకవర్గంలో తగు ప్రాధాన్యత దొరకడం లేదని పలువురు వాపోతున్నారు. దీంతో వారంతా వైసిపి వీడేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఇప్పటికే కొంతమంది కౌన్సిలర్లు, నాయకులు బేబినాయనతో టచ్‌లో ఉన్నట్లు చర్చ సాగుతోంది.

గ్రామాల్లో ఇదే పరిస్థితి

గ్రామాల్లో కూడా వైసిపిలో అసమ్మతి రాగం పెరుగుతున్నట్లు సమాచారం. సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు వైసిపిపై అసంతృప్తిగా ఉన్నట్లు చర్చ సాగుతుంది. ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో అసమ్మతి పెరగడంతో వైసిపి కేడర్‌ను కలవరపెడుతుంది. అసమ్మతి వాదులంతా ఎన్నికల ముందు వైసిపిని వీడి టిడిపిలో చేరుతారనే ప్రచారం జోరందుకుంది. కొన్ని రోజుల క్రితం కోట తలుపులు తెరిస్తే వైసిపి నేతలకు ఊపిరి ఆడకుండా చేరికలు ఉంటాయని బేబినాయన అనడంతో వారంతా ఆయనతో టచ్‌లో ఉన్నట్లు తెలిసింది. అసమ్మతి కొనసాగితే రానున్న ఎన్నికల్లో వైసిపి తీవ్ర నష్టం తప్పదని పలువురు రాజకీయ నేతలు అంటున్నారు.

పథకాలపై వివరిస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

అర్హతే ప్రామాణికంగా పథకాలు

డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

అర్హతే ప్రామాణికంగా ప్రజలకు అవసరమైన అన్ని పథకాలను రాష్ట్ర ప్రభుత్వం వర్తింప చేస్తోందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి పునరుద్ఘాటించారు. గురువారం నూతనంగా మంజూరైన తెల్ల రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు. స్థానిక కంటోన్మెంట్ ప్రాంతంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 805 మందికి రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు పొందడానికి రేషన్ కార్డు కీలకమని అన్నారు. అందువల్ల అర్హత ఉండి రేషన్ కార్డు పొందలేని వారికి వారి వివరాలను ప్రత్యేకంగా సేకరించి కార్డులు మంజూరయ్యే విధంగా చొరవ చూపామన్నారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయ యాదవ్, సహాయ కమిషనర్ ప్రసాదరావు, జోనల్ ఇన్చార్జ్ డాక్టర్ వి ఎస్ ప్రసాద్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు పాల్గొన్నారు.

గడపగడపకూ సమస్యలపై ఆరా తీస్తూ

27వ డివిజన్ స్టేడియం పేటలో జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో డిప్యూటి స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను చదివి వినిపించారు. స్థానికంగా ఉన్న సమస్యలపై ఆరా తీశారు. పలు చోట్ల విద్యుత్ సంబంధిత సమస్యలను స్థానికులు తెలిపారు. సామూహిక మరుగుదొడ్లు కావాలని, కుళాయిలు కావాలని కొంతమంది కోరారు. ప్రాధాన్యత పరంగా రోజుల వ్యవధిలోనే సమస్యలను పరిష్కరిస్తామని కోలగట్ల భరోసా ఇచ్చారు. వెంటనే సంబంధిత అధికారులకు తగు ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో నగర మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయ యాదవ్, సహాయ కమిషనర్ ప్రసాదరావు, స్థానిక కార్పొరేటర్ దుప్పాడ సునీత తదితరులు పాల్గొన్నారు.

ద్వై వార్షిక నగదు మంజూరు కింద

12,653 మందికి రూ. 57.9 కోట్ల లబ్ధి

ప్రజాశక్తి-విజయనగరం



చెక్కు అందజేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ, కలెక్టర్ నాగలక్ష్మి

నవరత్నాలు-ద్వై వార్షిక నగదు మంజూరు కార్యక్రమం ద్వారా జిల్లాలో 12,653 మందికి రూ. 57.98 కోట్ల మేర లబ్ధి చేకూరింది. వివిధ సంక్షేమ పథకాలకు అర్హత ఉండి నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోలేకపోవడం, బ్యాంకు ఖాతా వివరాలు సరిగా లేకపోవడం తదితర కారణాల వల్ల మిగిలిపోయిన వారికి నవరత్నాలు-ద్వై వార్షిక నగదు మంజూరు కార్యక్రమం ద్వారా లబ్ధి మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి.. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ నుంచి విద్యా శాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, కలెక్టర్ నాగలక్ష్మి, ఎమ్మెల్సీ రఘురాజు, గ్రామీణాభివృద్ధి, విద్య, బీసీ సంక్షేమం, సాంఘిక సంక్షేమం తదితర శాఖల అధికారులు, వివిధ ప్రాంతాల లబ్ధిదారులతో కలిసి వర్చువల్‌గా హాజరయ్యారు. బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదును జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం కలెక్టర్ నాగలక్ష్మి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి పథకాల లబ్ధిదారులు, విద్యార్థులకు రూ. మెగా చెక్కు ను అందజేశారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ కళ్యాణ చక్రవర్తి, బిసి సంక్షేమ శాఖ అధికారి యశోధన రావు, వివిధ శాఖల అధికారులు, పథకాల లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు.

గ్రీన్‌అంబాసిడర్ల నిరసనలు

ప్రజాశక్తి-శృంగవరపుకోట

శృంగవరపుకోట.. నిరసన తెలుపుతున్న గ్రీన్ అంబాసిడర్లు

గ్రీన్‌అంబాసిడర్లకు జిఒ 680 ప్రకారం రూ.10వేలు జీతం ఇస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలని ఎపి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన శృంగవరపుకోటలో గురువారం నిరసన చేపట్టారు. తొలుత పట్టణంలోని ఆర్‌టిసి కాంప్లెక్సు నుంచి దేవి కూడలి వరకు సిఐటియు ఆధ్వర్యాన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి మద్దిల రమణ మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్‌చేశారు. పిఎఫ్, ఇఎస్‌ఐ అమలు చేయాలని, గుర్తింపు కార్డు ఇవ్వాలని, బకాయి వేతనాలను 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి వెంటనే చెల్లించాలని డిమాండ్‌చేశారు. ప్రతి నెలా ఐదో తేదీకి కార్మికులకు జీతాలు చెల్లించాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్ ముత్యాలు, గ్రీన్ అంబాసిడర్ల సంఘం మండల అధ్యక్షులు ఎన్.చిన్నారావు, మండల కార్యదర్శి బి.గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

రామభద్రపురం : గ్రామాల పరిశుభ్రతతోపాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తోడ్పడుతున్న గ్రీన్‌అంబాసిడర్లకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం ఎంపిడిఒ రమామణికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి బలస శ్రీను మాట్లాడుతూ కార్మికులకు సుమారు ఏడాది నుంచి ప్రభుత్వం వేతనాలు ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయిస్తోందని మండిపడ్డారు. సకాలంలో జీతాలు రాకపోవడం వల్ల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయని చెప్పారు. ఇదే వ్యథతో ఇటీవల ఆరికతోటలో గ్రీన్‌అంబాసిడర్ మామిడి గౌరి ఆత్మహత్య చేసుకున్నారని గుర్తుచేశారు. గౌరి కుటుంబానికి రూ.10 లక్షలు పరిహారం ప్రకటించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయాలని, 2020లో ఇచ్చిన జిఒ 680 ప్రకారం రూ.10 వేల వేతనం ఇవ్వాలని, పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో పోలిరాజు, పరమేష్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భోగాపురం : గ్రీన్ అంబాసిడర్లకు బకాయి వేతనాలు చెల్లించాలని, వేతనాల పెంపు జీవో అమలు చేయాలని కోరుతూ స్థానిక తహశీల్దార్‌కు సిఐటియు నాయకులు బి.సూర్యనారాయణ ఆధ్వర్యాన గ్రీన్ అంబాసిడర్లు గురువారం వినతి అందజేశారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రజారోగ్యాన్ని పరిరక్షిస్తున్న పంచాయతీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డు టైం స్కేలు వర్కర్లకు వెంటనే పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని కోరారు. కనీస వేతనాలు అమలు చేయాలని, టెండర్ విధానం రద్దు చేయాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో బంగారి పైడిరాజు, నర్సయమ్మ, నర్సింగరావు, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

బొబ్బిలి : ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

జయహో విక్రమ్.. జయహో ఇస్రో

ప్రజాశక్తి-రామభద్రపురం

జయహో భారత్... జయహో విక్రమ్ ... జయ జయహో ఇస్రో.. అంటూ గురువారం విద్యార్థులు, ఉపాధ్యాయులు నాయుడువలస పాఠశాలలో సందడి చేశారు. చంద్రయాన్-3 విజయవంతమైన సందర్భాన్ని పురస్కరించుకొని విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ మేరా భారత్ మహాన్... జయహో ఇస్రో అంటూ నినదించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రెడ్డి వేణు, ఉపాధ్యాయులు జెసి రాజు, శేఖర్, శివప్రసాదు, కృష్ణంరాజు పాల్గొన్నారు.

బొబ్బిలి : చంద్రయాన్-3 విజయవంతం కావడంతో దేశానికి ప్రపంచ దేశాల్లో మంచి గుర్తింపు వచ్చిందని వాసు విద్యాసంస్థల కరస్పాండెంట్ రౌతు వాసుదేవరావు తెలిపారు. చంద్రయాన్-3 విజయవంతం కావడంతో వాసు జూనియర్, శ్రీ షిర్డీ సాయి డిగ్రీ కళాశాల విద్యార్థులు పట్టణంలో జాతీయ జెండాలతో భారీ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా వాసుదేవరావు మాట్లాడుతూ ఇస్రో శాస్త్రవేత్తల కృషి ఫలించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి-బొబ్బిలిరూరల్

ఎం.బూర్జవలస గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తామని సర్పంచ్ ఎస్.ఈశ్వరరావు అన్నారు. నూతన సచివాలయ భవనంలోని సర్పంచ్ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీలో మౌలిక సౌకర్యాలు కల్పనకు పని చేస్తున్నామని చెప్పారు. పంచాయతీలో ఉన్న ఎం.బూర్జవలస, గున్నతోటవలస, పనుకువలస గ్రామాలను అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జి.లక్ష్మణరావు, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో 'చేయి చేయి కలుపుదాం'

ప్రజాశక్తి-బొబ్బిలి

పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో చేయి చేయి కలుపుదాం.. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని బలపరుద్దాం కార్యక్రమాన్ని కాంగ్రెస్ నాయకులు గురువారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని కోరారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వస్తే గ్యాస్ బండ రూ.500, వితంతు, వృద్ధాప్య పింఛన్లు రూ.4 వేలు, రైతులకు రుణమాఫీ నాలుగు లక్షలు, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తారని పిసిసి సభ్యులు మువ్వల శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో యువజన నాయకులు మండపాక శ్రీనివాసరావు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీతం విద్యార్థుల నౌకాదళ విజ్ఞాన సందర్శన

ప్రజాశక్తి-విజయనగరం

స్థానిక గాజులరేగ పరిధిలో గల సీతం ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన విద్యార్థులు, ఎన్‌సిసి క్యాడెట్లు, ఉపాధ్యాయులు, విశాఖపట్నంలోని నావెల్ డ్యాక్‌యార్డ్ లో అమత్ -2023 పేరుతో నిర్వహిస్తున్న నౌకాదళ విజ్ఞాన ప్రదర్శన లో పాల్గొన్నారు. నౌకా పరికరాలు,క్షిపణులు, యుద్ధ వాహనాలను సందర్శించారు. విద్యార్థులంతా ఆసక్తితో ప్రదర్శనను తిలకించారు. ఈ సందర్శన తమకు ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

సీతం కళాశాల ఎక్సలార్‌తో అవగాహన ఒప్పందం

సీతం ఇంజినీరింగ్ కళాశాల, ఎక్సలార్ సంస్థ మధ్య అవగాహన ఒప్పందం జరిగింది. ఈ అవగాహన ఒప్పందంలో భాగంగా ఎక్సలార్ సీతం విద్యార్థులకు వివిధ రకాల సాంకేతిక పరిజ్ఞానాల్లోను శిక్షణ ఇస్తుంది. విద్యార్థులకు సంబంధించిన అకాడమిక్ ప్రాజెక్ట్ మార్గదర్శకత్వం, మలిదశ శిక్షణ కార్యక్రమం మొదలగు విషయాలులో సహాయం చేస్తుంది. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వెబినార్స్,సెమినార్స్ నిర్వహిస్తుంది. అధ్యాపకులకు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ నిర్వహిస్తుంది. కళాశాల డైరెక్టర్ డాక్టర్ మజ్జి శశి భూషణ్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ డివి రామమూర్తి ఎక్సలార్‌తో అవగాహన ఒప్పందం జరగడంతో ఆనందం వ్యక్తం చేశారు.

దోమల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని కెజిపూడి పంచాయతీ పరిధిలోని బంగారయ్యపేటలో బొద్దాం పిహెచ్‌సి వైద్య సిబ్బంది గురువారం దోమల నివారణ చర్యలు చేపట్టారు. ప్రతి ఇంటికీ వెళ్లి దోమల నివారణ మందు స్ప్రేయింగ్ చేశారు. ఇంటి ఆవరణలో చెత్త, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పద్మ, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల సందర్శన

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని జాకేరు ప్రాథమికోన్నత పాఠశాల, వేపాడ, సోంపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలను ఎంఇఒ పి.బాలభాస్కరరావు గురువారం సందర్శించారు. విద్యార్థుల వర్క్‌బుక్స్, పాఠ్యపుస్తకాలు, రీడింగ్, రైటింగ్ స్కిల్స్, ఉపాధ్యాయుల డైరీలు, పాఠ్యాంశ బోధన ప్రణాళిక, మధ్యాహ్న భోజనం పరిశీలించారు.

మానసిక వైద్యంపై అవగాహన

ప్రజాశక్తి - గుర్ల

స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ బి.షర్మిలి ఆధ్వర్యంలో వృద్ధులకు మానసిక వైద్య నిపుణులు డాక్టర్ మౌనిక తేజస్విని వృద్ధులకు అవగాహన కల్పించారు. వృద్ధుల్లో కొంత వయస్సు పై బడిన తరువాత మతిమరుపు, తనలో తాను మాట్లాడు కోవడం, నిద్ర సరిగ్గా పట్టకపోవడం వంటి లక్షణాలను ముందుగా కనిపిస్తాయన్నారు. అలాంటివారు మానసిక వైద్య నిపుణులను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది సిహెచ్ రాజు, సంతోష్ కుమార్, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బీమా సహాయం అందజేస్తున్న డిసిసిబి చైర్మన్ చినరామినాయుడు

ప్రసాద్ కుటుంబానికి బీమా సాయం

ప్రజాశక్తి-వేపాడ

మండలంలోని ఎన్‌కెఆర్‌పురంలో ఎస్‌సి కాలనీకి చెందిన నిమ్మిడిపల్లి ప్రసాద్ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు. దీంతో నామిని మౌనికకు రూ.10 వేల తక్షణ ఆర్థిక సాయాన్ని డిసిసిబి చైర్మన్ వి.వి.చినరామినాయుడు గురువారం అందజేశారు. మిగతా మొత్తాన్ని నామినీ బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్‌పర్సన్ ఎం.కస్తూరి, సర్పంచ్ జి.దేవి, ఉప సర్పంచ్ కె.పి.నాయుడు పాల్గొన్నారు.

బేబీనాయన ఆర్థిక సాయం

ప్రజాశక్తి-బాడంగి

బాడంగి గ్రామంలో సుగ్గు జగన్నాథం బోదకాలుతో చాలాకాలం నుంచి బాధపడుతున్నాడు. గ్రామస్తులు, నాయకుల సహాయంతో శస్త్రచికిత్స చేయడంతో నయమైంది. అనంతరం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకుని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బేబినాయన ఆయనకు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కండి రమేష్, ఎంపిటిసి దేవరపల్లి శ్రీనివాసరావు, ఆర్య వైశ్య సంఘ నాయకులు రాజు, కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు 'సిఎంకు వేడుకోలు' వాయిదా

విజయనగరం : ఈ నెల 25న విజయవాడ గాంధీనగర్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించ తలపెట్టిన సిఎంకు వేడుకోలు కార్యక్రమం తాత్కాలికంగా వాయిదా పడిందని రాష్ట్ర సంయుక్త కార్యాచరణ కమిటీ సభ్యులు బి.సురేష్, కె. శ్రీనివాస్, కెవి రవిశంకర్, బొద్దాన శంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

గ్రామాలాభివృద్ధికి ప్రాధాన్యత

బస్సును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు

ప్రజాశక్తి - నెల్లిమర్ల

గ్రామాలాభివృద్ధికి వైసిపి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తుందని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పల నాయుడు, ఎమ్మెల్సీ డాక్టర్ పి సురేశ్ బాబు అన్నారు. గురువారం కొండవెలగాడ, చంద్రంపేట, చిన బూరాడ పేట, పారసాం గ్రామాల్లో నూతన సచివాలయం, రైతు భరోసా కేంద్రాలు, సిసి రోడ్లు, విజయనగరం నుంచి కొండవెలగాడ మీదుగా గజపతినగరానికి ఆర్‌టిసి బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అందించడంతో బాటు ప్రభుత్వ సేవలు నేరుగా అందించడానికి సచివాలయం వ్యవస్థ, రైతులకు రైతు భరోసా కేంద్రాలు, వైద్య సేవలు కోసం గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కాగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఇబ్బందులు పడకుండా విజయనగరం నుంచి కొండ వెల గాడ మీదుగా గజపతినగరం ఆర్‌టిసి బస్సు వేశామన్నారు. ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న వైసిపి ప్రభుతానికి మరోసారి మద్దతు పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో పరిశీలకులు అందవరపు సూరిబాబు, ఆర్‌టిసి జోనల్ ఛైర్‌పర్సన్ గదల బంగారమ్మ, డిసిసిబి వైస్ ఛైర్మన్ చనమల్ల వెంకట రమణ, జెడ్‌పిటిసి గదల సన్యాసి నాయుడు, వైస్ ఎంపిపిలు సారికి వైకుంఠం నాయుడు, పతివాడ సత్యనారాయణ, నగర పంచాయతి వైస్ ఛైర్మన్ సముద్రపు రామారావు, నాయకులు మత్స సత్య నారాయణ, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రేగాన శ్రీనివాస రావు, గుర్ల జెడ్‌పిటిసి శీర అప్పల నాయుడు, తుమ్మల పేట పిఎసిఎస్ అధ్యక్షులు కోట్ల పైడి నాయుడు, ఎంపిటిసి సంగం రెడ్డి జగన్నాథం, నాయకులు కర్రోతు వెంకట రమణ, బెల్లాన రామారావు తదితరులు పాల్గొన్నారు.

కాగితాపల్లిలో గడపగడపకు...

రేగిడి: మండలంలోని పారంపేట పంచాయతీ పరిధి కాగితాపల్లి గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కంబాల జోగులు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై కరపత్రాలు అందించి అవగాహన కల్పించారు. ప్రజలకు ఏఏ పథకాలు అందుతున్నాయో ఎమ్మెల్యే స్వయంగా చదివి వినిపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాజకీయాలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైసిపి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సచివాలయ, వాలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి వావిలపల్లి జగన్మోహన్‌రావు, మండల వైసిపి నాయకులు, మండల సర్పంచులు ఎంపిటిసిలు, అధికారులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు దుర్మార్గం : సిఐటియు

ప్రజాశక్తి - నెల్లిమర్ల

నిరసన చేపడుతున్న నగర పంచాయతీ కార్మికులు, సిఐటియు నాయకులు

ఛలో విజయవాడ కార్యక్రమాన్ని భగ్నం చేస్తూ అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు కిల్లంపల్లి రామారావు అన్నారు. అక్రమ అరెస్టులకు నిరసనగా ఏపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక నగర పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం నగర పంచాయతి కార్మికులు చలో విజయవాడ కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా జగన్మోహన్ రెడ్డి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి తన పాదయాత్రలో హామీ ఇచ్చి మరిచి పోవడం దారుణమన్నారు. కార్యక్రమంలో ఏపి మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకులు టి. బాబూరావు, హరిబాబు, ఎం. దుర్గారావు, లక్ష్మీ, శశిరేఖ, శ్రీని వాసరావు తదితరులు పాల్గొన్నారు.

27 నుంచి పవన్ జన్మదిన వారోత్సవాలు

ప్రజాశక్తి-బొబ్బిలి

జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వారోత్సవాలను ఈ నెల 27 నుంచి సెప్టెంబర్ 2 వరకు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పాలూరి బాబు తెలిపారు. జనసేన కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 27న మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తామన్నారు. 28న భవన నిర్మాణ కార్మికులకు ఆహారం పంపిణీ, 29న పర్యావరణ పరిరక్షణకు మొక్కలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 30న లచ్చయ్యపేట అనాథాశ్రమంలో చిన్నారులకు భోజనాలు, 31న అంధుల పాఠశాల విద్యార్థులకు భోజనాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. సెప్టెంబర్ 1న మోటారు సైకిల్ ర్యాలీ, కేక్ కటింగ్, 2న జన్మదిన వేడుకలు నిర్వహిస్తామని వివరించారు. కార్యక్రమంలో జనసైనికులు పాల్గొన్నారు.

కర్రి సత్యనారాయణకు డాక్టరేట్

ప్రజాశక్తి-బొబ్బిలి

కళారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న నట సమాఖ్య అధ్యక్షులు, శ్రీకళా భారతి ఉపాధ్యక్షులు కర్రి సత్యనారాయణకు ఆసియా అంతర్జాతీయ సాంస్కృతిక విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. బొబ్బిలి ప్రాంతంలో కళారంగాన్ని అభివృద్ధి చేసేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కళా రంగానికి కర్రి సత్యనారాయణ చేస్తున్న సేవలను గుర్తించిన సాంస్కృతిక విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రదానం ప్రకటించింది. ఈ నెల 27న బెంగళూరులో డాక్టరేట్ పురస్కారాన్ని కర్రి సత్యనారాయణ అందుకోనున్నారు. సత్యనారాయణను పట్టణ ప్రముఖులు, కళాకారులు అభినందించారు.

మంచిబడి పుస్తకావిష్కరణ

బొబ్బిలి : బాల సాహిత్య రచయిత ఎన్.వి.ఆర్ సత్యనారాయణమూర్తి రచించిన మంచి బడి, అంకెల గారడి పుస్తకాలను విశాఖ ఫిల్మ్ జర్నలిస్ట్ నవీన్ ప్రసాద్, అభ్యుదయ విద్యా సంస్థల అధినేత చింతా శారద, నేను సైతం స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు లంక వాసుదేవరావు గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎన్.వి.ఆర్ సత్యనారాయణమూర్తిని సన్మానించారు. తెలుగు భాషాభివృద్ధికి సత్యనారాయణమూర్తి చేస్తున్న కృషిని వారు అభినందించారు. సమాజానికి ఉపయోగపడే రచనలు చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ విద్యార్థులు, యువతను చైతన్యం చేసి మంచి మార్గంలో నడిపించేందుకు రచనలు చేస్తున్నామని చెప్పారు.

రేజేరులో పొలంబడి

బాడంగి : మండలంలోని రేజేరు గ్రామంలో డాక్టర్ వైఎస్ఆర్ పొలంబడి కార్యక్రమాన్ని ఎఒ కె.శిరీష ఆధ్వర్యంలో విఎఎ వాడాడ సాయికుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడుతూ వరి పంటను ఆశించే మొదటి దఫా చీడపీడల యాజమాన్యం గురించి రైతులకు అవగాహన కల్పించారు. పొలాల్లో మిత్ర, శత్రు పురుగులు ఎలా గమనించి, లెక్క కట్టి, సస్యరక్షణ చర్యలు ఎలా చేపట్టాలో వివరించారు.

శృంగవరపుకోట : పొలంబడి కార్యక్రమం ద్వారా రైతులకు వ్యవసాయ సాగులో మెలకువలు వివరిస్తున్నట్లు ఎఒ కె.రవీంద్ర తెలిపారు. సంతగైరమ్మపేటలో నిర్వహించిన పొలంబడి కార్యక్రమంలో పొలం పరిసరాల పరిశీలన, మిత్ర, శత్రు పురుగులను గుర్తించడంపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో విఎఎ ఎల్.రవిచంద్ర కుమార్, ఎండి వివేక్, జి.భాస్కర్, జెడ్‌బిఎన్ఎఫ్ సిబ్బంది ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

నాయుడు కాలనీలో కాలువలు నిర్మించండి

కమిషనర్‌కు కాలనీ వాసుల వినతి

ప్రజాశక్తి-బొబ్బిలి

నాయుడుకాలనీలో పర్యటిస్తున్న కమిషనర్

పట్టణంలోని నాయుడుకాలనీలో కొన్ని ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, కాలువలు నిర్మించాలని కాలనీ ప్రజలు మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్రీనివాసరావును కోరారు. నాయుడు కాలనీలో గురువారం కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో మాట్లాడి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువలు లేకపోవడంతో మురుగునీరు, వరదనీరు ఇళ్ల ముందు నిల్వ ఉంటోందని స్థానికులు వాపోయారు. నిధులు కేటాయించి కాలువలు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీనిచ్చారు. కాలనీలో పారిశుధ్య పనులు చేపట్టాలని, కాలువలు, రోడ్లు శుభ్రం చేయాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివను ఆదేశించారు.

కళాశాల భూమి ఆక్రమణకు ప్రయత్నం

అడ్డుకున్న ప్రిన్సిపల్, సిబ్బంది

కళాశాల ప్రిన్సిపల్‌తో వాగ్వివాదానికి దిగిన స్థానికులు

ప్రజాశక్తి-కొత్తవలస

కొత్తవలస ప్రభుత్వ జూనియర్ కళాశాల భూమిని కొంతమంది కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇది గమనించిన కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు అడ్డుకున్నారు. కొద్ది కాలంగా కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రవేశ ద్వారం ఎడమ వైపు ఉన్న స్థలాన్ని ఆక్రమించడానికి చూస్తున్నారు. కళాశాల సెలవు రోజుల్లో ఆ స్థలంలో మట్టి, రాయి తరలించి చదును చేస్తున్నారు. గత రెండు రోజుల నుంచి వ్యాను, ఆటో అక్రమంగా పార్కింగ్ చేసి ఉన్నాయి. ప్రినిపల్, సిబ్బంది కలిసి అదే స్థలం నుంచి ప్రహరీ నిర్మాణానికి ప్రయత్నించగా స్థానికులు అడ్డుకున్నారు. ఆ స్థలంలో గుడి కట్టబోతున్నామని, వారితో వాగ్వాదానికి దిగారు. పనులు అడ్డుకోవద్దని సిబ్బంది చెప్పినా వినిపించుకోలేదు. పనులు చేపడితే కళాశాల మార్గాన్ని మూసేస్తామని బెదిరించారు. గతంలో కూడా ఇలాగే కళాశాల గేటుకు తాళం వేశామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ విషయంపై కలెక్టర్, తహశీల్దార్, పోలీసులకు ఫిర్యాదు చేశామని కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు.

స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలి

ప్రజాశక్తి- భోగాపురం

తరచూ ప్రమాదాలు జరుగుతున్న ముక్కాం వెళ్లే రహదారి పై స్పీడ్ బ్రేకర్స్ నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. రహదారి మీద నుంచి పెద్ద క్వారీ లారీలు అతి వేగంతో తిరుగుతున్నాయని, నెమ్మదిగా వెళ్ళమని లారీ డ్రైవర్లను ఎన్నిసార్లు అభ్యర్థించినా వారు వినటం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. చాలామంది వాహన దారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ఈ రోడ్డు గుండా వేగంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని చెబుతున్నారు. ఈ రహదారిపై గాబువానిపేట గ్రామం వద్ద ఈ మధ్య 8 సంవత్సరాల పాప రోడ్డు ప్రమాదంలో చేయి విరిగి తీవ్రంగా గాయపడిందని, సోమవారం ఒక వ్యక్తికి ఆటో డీ కొట్టటడం వల్ల కాలు విరిగిపోయిందని, గురువారం కూడా ముంజేరు సచివాలయం వద్ద రోడ్డు ప్రమాదంలో యువకునికి తీవ్ర గాయాలయ్యని ఈ వారంలోనే రెండు రోడ్డు ప్రమాదాలు జరిగాయని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రహదారి వెంట ఉన్న ప్రతీ గ్రామం వద్ద స్పీడ్ బ్రేకర్లు నిర్మించాలని, వాహన దారులు వేగంగా వెళ్లకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

కూరగాయల పంటల పరిశీలన

ప్రజాశక్తి-గజపతినగరం

మండలంలోని శ్రీరంగరాజపురం గ్రామంలో కూరగాయల పంటలను గురువారం శాస్త్రవేత్తలు ఎం.వి.శ్రీనివాసరావు, ఎం.స్వాతి పరిశీలించారు. పంటల్లో వచ్చే దోమ నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో విఎఎలు వినయ్, మస్తాన్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

మనస్తాపంతో యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-విజయనగరం టౌన్, నెల్లిమర్ల

తండ్రి లేడు.. ఉద్యోగం లేదు.. అన్నకు పెళ్లి కాలేదన్న మనస్తాపంతో పల్లి వాసు (30) బుధవారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకున్న ఆత్మహత్య చేసుకున్నాడు. నెల్లిమర్ల మండలం అలుగోలు గ్రామానికి చెందిన వాసు కొంతకాలం క్రితం వరకు ఓ ఫార్మా కంపెనీలో ఉద్యోగం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగం కోసం పోటీ పరీక్షలు రాసేవాడు. ఉద్యోగం చేస్తూ పోటీ పరీక్షలకు సిద్ధమవడం కష్టంగా ఉందని 9 నెలల క్రితం ఉద్యోగాన్ని వదిలి పద్మావతి నగర్ లో ఉంటున్న తన అన్నయ్య సంతోష్ వద్దకు వచ్చి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నాడు. అయితే తాను గర్భంలో ఉండగా తండ్రి పోయాడని, తన అన్న సంతోష్‌కు ఉద్యోగం లేక పుస్తకాల వ్యాపారం చేయడం వలన వివాహం కాలేదని, తాను కూడా మంచి ఉద్యోగం సంపాదించలేకపోతున్నాను అని మనస్థాపంతో ఇంట్లోని పూజా గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పుస్తకాలు వ్యాపారం చేసుకునే సంతోష్ ఇంటికి వచ్చిన తర్వాత రాత్రి 10:30 గంటల సమయం అయిన తమ్ముడు రాలేదని భావించి ఫోన్ చేశాడు. ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో ఇంట్లో ఉన్నాడేమోనని చూశాడు. పూజాగది తలుపు వేసి ఉండటంతో అనుమానం వచ్చి తలుపులు విరగగొట్టి చూడగా ఉరి వేసుకుని ఉన్నాడు. ఫిర్యాదు మేరకు వన్ టౌన్ ఎస్ఐ అశోక్ కుమార్ సంఘటన స్థలం చేరుకొని పరిశీలించారు.

IN THE HON'BLE COURT OF THE SPL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS(MOBILE) -CUM- II ADDL. JUNIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
O.S 502 / 2021.

Between:
VARADA RAMESH .....PLAINTIFF.
And:
OMMI VENKATAPPAJI
OMMI DEDEEPYA ....DEFENDANTS.

SUIT NOTICE

To,
DEFENDNAT -1.
Ommi Venkatappaji S/o Late Appa Rao Hindu, Aged 40 years, residing at Plot NO: 10, SBI Colony, Gopal Nagar, Sub Jail Back Side, Vizianagaram.

Please take notice that the above named plaintiff filed the above suit against you and another for Specific Performance. The above matter stands posted to **Dt: 8-9-2023** for your appearance before Hon'ble Court and your are here by ordered to attend before the THE SPL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS (MOBILE) -CUM- II ADDL. JUNIOR CIVIL JUDGE AT VIZIANAGARAM on the said date at **10.30 A.M** in person or through an advocate failing which the matter will be heard and determined in your absence exparte.

By the order of the Hon'ble Court.

G.N. MURTY, B.A.B.L.,
ADVOCATE
S.F.1, VINAY RESIDENCY
POLICE QUARTERS ROAD,
VISALAKSHI NAGAR,
VISAKHAPATNAM-43
Cell: 9848404085

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్ట్ విజయనగరంలో
EA.132/2022 in EA.316/2021 in EP.117/2013 in O.S.138/2011

వేములకొండ పార్వతి (died) మరియు మరియొకరు. ......పిటిషనర్లు
యెదిరి
ఆదుర్తి అప్పలనరసింహులు (died) మరియు యితరులు. ......రెస్పాండెంట్స్
టు
R.2. ఆదుర్తి అప్పలనరస, భర్త లేటు ఆదుర్తి అప్పల నరసింహులు, వయస్సు సుమారు 62 సంవత్సరములు, గృహిణి, ప్లాట్ నంబరు 128, పైడిమాంబ కాలనీ, కామాక్షి నగర్, విజయనగరం.

పై నంబరు గల పిటిషన్ లో, పిటిషనర్లు మీకు ఎన్ని పర్యాయములు కోర్టు నుండి సమనులు పంపినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక పోవడంవలన, శ్రీ కోర్టువారు ఈ పత్రికా ముఖముగా మీకు సమనులు పంపుటకై ఆదేశించి, మీ హాజరుకై సదరు పిటిషన్‌ను **తే.01.09.2023దీ** నాటికి వాయిదా వేసియున్నారు. కావున **తే.01.09.2023 దీన, ఉదయం గం. 10-30** లకు మీరు స్వయముగా గాని, లేక మీ వకీలుద్వారా గాని శ్రీ కోర్టు వారి యెదుట హాజరై మీ వాదనను వినిపించుకొనవలెను. లేనియెడల లభ్యమగు రికార్డుల మూలముగా మీ పరోక్షములో తీర్మానము చేయబడునని తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఆదేశములతో ప్రచురించడమైనది)

కె. కృష్ణ మూర్తి,
పిటిషనర్ల తరపు న్యాయవాది,
కూరెళ్ళ వారి వీధి, కొత్తపేట
విజయనగరం - 535002.

ధర్నా చేస్తున్న టిడిపి, సిపిఎం నాయకులు, పోరాట సమితి సభ్యులు

గుర్ల ప్రాజెక్టు పూర్తి చేయాలని ధర్నా

ప్రజాశక్తి-మెంటాడ

గుర్ల ప్రాజెక్టును పూర్తిచేయాలని స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం గుర్ల ప్రాజెక్టు పోరాట సమితి ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి మండల అధ్యక్షులు చలుమూరి వెంకట్రావు మాట్లాడుతూ పాతికేళ్లుగా గుర్ల ప్రాజెక్టు నిర్మాణం పూర్తిచేయలేదన్నారు. రైతులకు సాగునీటికి కష్టాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రాజెక్టుకు అవసరమైన అదనపు నిధులు మంజూరు చేసి పూర్తి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి రాకోటి రాములు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు గొర్లె ముసలినాయుడు, రెడ్డి రాజగోపాల్, గిరిజన సంఘం మండల కార్యదర్శి తామరాపల్లి సోములు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంద్రేటి అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

జ్యూట్ కార్మికుల పిఎఫ్ బాధ్యత ఎమ్మెల్యేదే

సిఐటియు జిల్లా అధ్యక్షులు శంకరరావు

ప్రజాశక్తి-బొబ్బిలి

శ్రీలక్ష్మి శ్రీనివాస జ్యూట్ మిల్లు కార్మికులకు పిఎఫ్ సొమ్ము కట్టించే బాధ్యత ఎమ్మెల్యే శంబంగి వెంకట చినప్పలనాయుడుదేనని సిఐటియు జిల్లా అధ్యక్షులు పి.శంకరరావు అన్నారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రాడ్యుటీ, పిఎఫ్ బకాయిలు చెల్లిస్తామని 2019లో ఎమ్మెల్యే సమక్షంలో ఆదర్శ కార్మిక సంఘం, కార్మిక శాఖాధికారుల ఆధ్వర్యంలో ఒప్పందం జరిగిందని గుర్తుచేశారు. ఎన్నో పోరాటాలు చేస్తే పాత పర్మినెంట్ కార్మికులకు గ్రాడ్యుటీ బకాయిలు చెల్లించారని తెలిపారు. 1500 మంది కార్మికులకు పిఎఫ్ బకాయి రూ.2.30 కోట్లు చెల్లించకపోవడంతో పిఎఫ్ పింఛను అందడం లేదని చెప్పారు. అందులో రూ.60లక్షలు మాత్రమే కెవిఆర్ చెల్లిస్తామని చెప్పడం దుర్మార్గమన్నారు. ఎమ్మెల్యే శంబంగి జోక్యం చేసుకుని, కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

26న జ్యూట్‌మిల్లు వద్ద కార్మికులతో సమావేశం

ఈ నెల 26న ఉదయం 10 గంటలకు శ్రీలక్ష్మి శ్రీనివాస జ్యూట్‌మిల్లు వద్ద కార్మికులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నామని పి.శంకరరావు చెప్పారు. సమావేశంలో పిఎఫ్ బకాయిలపై చర్చించి కార్యక్రమాన్ని రూపొందిస్తామని చెప్పారు. సమావేశంలో సిఐటియు నాయకులు బి.శ్రీనివాసరావు, కార్మికులు శంకరరావు పాల్గొన్నారు.

పరిహారం సొమ్ము ఎవరి జేబుల్లోకి? : టిడిపి

ప్రజాశక్తి-గజపతినగరం

గిరిజన యూనివర్సిటీకి భూములిచ్చిన రైతులకు సరిగా పరిహారం అందలేదని, ఆ డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ అనుమానం వ్యక్తంచేశారు. గురువారం టిడిపి కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడారు. గిరిజన యూనివర్సిటీ స్థల సేకరణకు 37 కోట్లు ఖర్చుపెట్టినట్లు లెక్కలు చూపిస్తున్నారని తెలిపారు. వాస్తవానికి నిర్వాసితులలో పలువురికి ప్రభుత్వం చెల్లింపులు చేయలేదని ఆరోపిస్తున్నారని, దీనిపై తమకు అనేక అనుమానాలు ఉన్నాయని చెప్పారు. స్థల సేకరణకు ఖర్చుపెట్టామన్న రూ.37 కోట్లు ఎవరి జేబులోకి పోయిందో అర్థం కావడం లేదన్నారు. వెంటనే భూములు, చెట్లు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టిడిపి నాయకులు లెంక సత్యనారాయణ, చిన్నంనాయుడు, తదితరులు పాల్గొన్నారు.

27న తైక్వాండో పోటీలకు ఎంపికలు

ప్రజాశక్తి-బొబ్బిలి

కళాభారతి ఆడిటోరియంలో ఈ నెల 27న తైక్వాండో జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు క్రీడాకారులు ఎంపిక చేపడుతున్నట్లు కోచ్ బంకురు ప్రసాద్ తెలిపారు. తైక్వాండో క్రీడాకారుల ఎంపిక ప్రచార పత్రాలను కోటలో గురువారం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బేబినాయన విడుదల చేశారు. ఈ సందర్భంగా బేబినాయన మాట్లాడుతూ తైక్వాండో క్రీడ పట్ల యువత, విద్యార్థులు ఆసక్తి కనబరచాలని కోరారు. క్రీడలతో మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఎంపికలకు జిల్లా వ్యాప్తంగా 300 మంది క్రీడాకారులు హాజరవుతారని కోచ్ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో తైక్వాండో క్లబ్ సభ్యులు ఎస్.శ్రీనివాసరావు, క్రీడాకారులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి - వంగర

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఎంఇఒ యాగాటి దుర్గారావు అన్నారు. ఈ మేరకు మండలంలోని ఎం సీతారాంపురం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఐఎఫ్ఎ మాత్రలను ఆయన దగ్గరుండి విద్యార్థులకు వేశారు. విద్యార్థులు రాసిన నోట్ పుస్తకాలను తనిఖీ చేసి తప్పు, ఒప్పులను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సుందరమ్మ, పెంకి గౌరీ శంకర్, వాణి కుమారి ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
I.P.No.11/2023

Between:
Yandamuri Sunitha, D/o.Y.Venkata Rao, resident at Railway New Colony, Door No.T/131/1, Vizianagaram. ....Petitioner
And:
1. Vola Santha, W/o.Pentayya, Business, residing at Gajularega, Opposite of Mutyalamma Gudi, Vizianagaram.
2. Boda Pentamma, D/o.late Appalaswamy, Tailoring Work, R/o.Narava Village, Gantyada Mandal, Vizianagaram Dist.
3. Relli Kumari, W/o.late Prakash, R/o.Boddavalasa Village, Gantyada Mandal, Vizianagaram Dist.
4. Relli Devi, W/o.Bangaru Naidu, R/o.Badukondapeta Village, H/o Cheluru, Vizianagaram Mandal & Dist.
5. Balanagu Krishna Veni, W/o.late Murali Krishna, Resident of Chikkala Veedhi, Near Gosha Hospital, Vizianagaram.
6. E.Sumathi, W/o.Ramakrsihna, Resident of beside fruitshop, Thotapalem, Vizianagaram.
7. Shaik Rujuvana, W/o.Nur Mohammad, Resident of Abhada Veedhi, Near Gosha Hospital, Vizianagaram.
8. Karrothu Bangaru Naidu, S/o.Sanyasi Naidu, Resident of Ayyannapeta, Paulnagar Durgamma Thalli Temple, Near Gudi, Vizianagaram.
9. Pratha Santhosh Sarma, S/o.Sriramchandra Murthy, Resident of near Panchamukha - Anjaneya Swamy Temple, Vizianagaram.
10. Koyalada Ravi Kumar, S/o.late Suryanarayana, Resident of Near Gadikhana, B.Balaji International Hotel, Vizianagaram.

.......Respondents

GENERAL NOTICE

The petitioner filed the above IP for declaration of insolvency have she became indigent for discharge of debts contacted by her with the creditors 10 in number.

The Honourable Court has been pleased to order the General Notice to whom show ever, it may concern to appear either in person or through an advocate on **14-9-2023 at 10.30 a.m.** for raising objections if any in the above matter, otherwise the matter will be heard ex-parte.

MAJJI YOGESWARA RAO
Advocate for the petitioner
VIZIANAGARAM
Cell : 9440133743